సీపీ సన్‌ప్రీత్‌సింగ్‌కు అవార్డు ప్రదానం

సుబేదారి, జూన్ 15 : వరంగల్ పోలీసు కమిషనరేట్ నుంచి అత్యధికంగా రక్త దానం చేసినందుకు గవర్నర్ జిష్ణుదేవ్ వర్మ పోలీసు కమిషనర్ సన్‌ప్రీత్ సింగ్‌కు అవార్డు అందజేశారు. ప్రపంచ రక్తదాతల దినోత్సవం సందర్భంగా హైదరాబాద్‌లో గవర్నర్ చేతుల మీదుగా సీపీ హై బ్లడ్ డోనర్ మోటివేటర్ అవార్డు అందుకున్నారు.

లోక్ అదాలత్‌లో 13,754 కేసుల పరిష్కారం

సుబేదారి, జూన్ 15 : లోక్ అదాలత్‌లో వరంగల్ పోలీసు కమిషనరేట్ పరిధి (వరంగల్, హనుమకొండ, జనగామ జిల్లాలు) లో 13,754 కేసులు పరిష్కారమైనట్లు పోలీసు కమిషనర్ సన్‌ప్రీత్ సింగ్ ఒక ప్రకటనలో తెలిపారు. వివిధ పోలీసు స్టేషన్లలో నమోదైన కేసుల్లో 991 పరిష్కారమయ్యాయి. వాటిలో సెంట్రల్ జోన్‌లో 455 కేసులు, ఈస్ట్‌జోన్‌లో 258 కేసులు, వెస్ట్ జోన్‌లో 278 కేసులు ఉన్నాయి. మిగతా డిజాస్టర్ మేనేజ్‌మెంట్ కేసులు 5,248, పెట్టి కేసులు 4,701, మోటర్ వెహికల్ కేసులు 2,551 పరిష్కారమయ్యాయి. అలాగే 263 సైబర్ కేసుల్లో పెండింగ్‌లో ఉన్న రూ.1,06,52,00కు రూ.20,81,188 బాధితులకు అందజేశామని ప్రకటనలో పేర్కొన్నారు.

న్యాయం చేయాలని వివాహిత ఆందోళన

అత్తింటి వారి ఇంటి ఎదుట నిరసన

తమ్మడపల్లిలోని అత్తగారింటి ఎదుట బైఠాయించి నిరసన వ్యక్తం చేస్తున్న శ్రావణి

బచ్చన్నపేట, జూన్ 15 : ప్రేమించి పెళ్లి చేసుకుని ఎనిమిది నెలలు గడువక ముందే కట్నం తెమ్మని వేధిస్తున్న భర్త తీరుపై వివాహిత ఆందోళన చేపట్టిన ఉదంతం మండలంలోని తమ్మడపల్లిలో వెలుగు చూసింది. బాధితురాలు తెలిపిన వివరాల ప్రకారం.. తమ్మడపల్లికి చెందిన పోగుల నర్సింహులు, విజయలక్ష్మి దంపతుల కూతురు శ్రావణిని ఇదే గ్రామానికి చెందిన బేజాడి మల్లేశ్, మంజుల దంపతుల కుమారుడు కరుణాకర్ ప్రేమించాడు. నాలుగేళ్ల క్రితం కొడవటూరు ఆలయంలో వివాహం చేసుకున్నాడు. ఆరు నెలల వరకు కలిసి ఉన్న అనంతరం కరుణాకర్ కట్నం తెమ్మని శ్రావణిని వేధించడం ప్రారంభించాడు. తాము వేర్వేరు కులాలకు చెందిన వారు కావడంతో విడిపోదామని ఒత్తిడి తెస్తున్నాడని శ్రావణి ఆరోపించింది. దీంతో ఆదివారం అత్తింటి వద్ద ఆందోళన చేపట్టానని వివరించింది. తన భర్తతోనే కాపురం చేస్తానని, న్యాయం చేసే వరకు ఆందోళన విరమించనని స్పష్టం చేసింది. ఈ నేపథ్యంలో బాధితురాలు పోలీస్‌స్టేషన్‌లో ఫిర్యాదు చేయగా కరుణాకర్‌కు కౌన్సెలింగ్ ఇచ్చారు. అయినా అతడిలో మార్పు రాలేదని శ్రావణి పేర్కొంది. ఈ విషయమై మహిళా సంఘాలు స్పందించి తనకు అండగా నిలువాలని కోరింది.

నేడు రైతులతో సీఎం ముఖాముఖి : కలెక్టర్

జనగామ, జూన్ 15 (నమస్తే తెలంగాణ) : రైతునేస్తం కార్యక్రమంలో భాగంగా ఈనెల 16న ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి హైదరాబాద్‌లోని వ్యవసాయ విశ్వవిద్యాలయం ఆడిటోరియం నుంచి వివిధ జిల్లాల రైతులతో ముఖాముఖి మాట్లాడనున్నారని, కలెక్టర్ రిజ్వాన్ బాషా షేక్ తెలిపారు. మధ్యాహ్నం 3 గంటలకు జరగనున్న రైతు వేదికల్లో ప్రత్యక్ష ప్రసారం ఉంటుందని పేర్కొన్నారు. ఈ మేరకు ఆదివారం ఆయన ఒక ప్రకటన విడుదల చేశారు. జిల్లాలోని 24 రైతు వేదికలలో కొత్తగా ప్రారంభం కానున్న దృశ్య శ్రవణ మాధ్యమాలతో పాటు, ఇంతకముందే ప్రారంభమైన వాటిద్వారా 12 రైతు వేదికలతో కలిపి మొత్తంగా 36 రైతు వేదికలలో సీఎం రైతులతో మాట్లాడుతారని తెలిపారు. జనగామ మండలం చీటకోడూరు రైతు వేదిక నుంచి జిల్లా కలెక్టర్ షేక్‌రిజ్వాన్ భాషా, స్టేషన్‌ఘన్‌పూర్ స్టేషన్ రైతు వేదిక నుంచి అదనపు కలెక్టర్ పింకేశ్‌కుమార్, మార్కెట్ చైర్‌పర్సన్ లావణ్య, పాలకుర్తి రైతు వేదిక నుంచి అడిషనల్ కలెక్టర్ రెవెన్యూ రోహిత్ సింగ్, మార్కెట్ చైర్‌పర్సన్ మంజుల, రఘునాథపల్లి రైతు వేదిక నుంచి జిల్లా గ్రంథాలయ సంస్థ చైర్మన్ రాంబాబు, చీటకోడూరు రైతు వేదిక నుంచి తెలంగాణ రీజినల్ రోడ్ ట్రాన్స్‌పోర్ట్ మెంబర్ చిలివేరు అభిగౌడ్, జనగామ మార్కెట్ చైర్మన్ శివరాజ్ యాదవ్, కొడకండ్ల రైతు వేదిక నుంచి మార్కెట్ చైర్‌పర్సన్ నల్ల అండాలు, రామవరం రైతు వేదిక నుంచి స్పెషల్ డిప్యూటీ కలెక్టర్ హనుమనాయక్, దేవరుప్పుల రైతువేదిక నుంచి స్పెషల్ డిప్యూటీ కలెక్టర్ సుహాసిని, బచ్చన్నపేట మండలం కొన్నె రామచంద్రాపురం రైతు వేదిక నుంచి జనగామ ఆర్డీవో గోపిరామ్‌నాయక్, చిల్పూరు మండలం మల్కాపూర్ రైతు వేదిక నుంచి స్టేషన్‌ఘన్‌పూర్ ఆర్డీవో డీఎస్ వెంకన్న కార్యక్రమాల్లో పాల్గొంటారని కలెక్టర్ షేక్‌రిజ్వాన్‌బాషా తెలిపారు.

వీడియో కాన్ఫరెన్స్‌ను విజయవంతం చేయాలి

స్టేషన్ ఘన్‌పూర్, జూన్ 15 : మండలంలోని పలు గ్రామాల రైతు వేదికల్లో నిర్వహించే సమావేశంలో రైతులతో సీఎం ముఖాముఖి కార్యక్రమం నిర్వ హిస్తున్నట్లు మండల వ్యవసాయాధికారి చంద్రన్‌కుమార్ తెలిపారు. ఆదివారం ఆయన ఒక ప్రకటన విడుదల చేశారు. సోమవారం మధ్యాహ్నం 2 గంటలకు సీఎం రేవంత్‌రెడ్డి రాష్ట్రంలోని 1,031 రైతువేదికల్లో ఏర్పాటు చేసిన వీడియో కాన్ఫరెన్స్ యూనిట్లను ప్రారంభిస్తారని తెలిపారు. ప్రజాప్రతినిధులు, రైతులు పాల్గొని విజయవంతం చేయాలని ఆయన కోరారు.

నమస్తే తెలంగాణ క్లాసిఫైడ్స్

CHANGE OF NAME
I, SHAMALA RAMESH @ SAMALA RAMESH S/o Veeraiah, R/o. H.No. 4-17, Kothaguda Village and Mandal, Mahabubabad Dist - 506391 T.G. Changed my name from SHAMALA @ SAMALA RAMESH to SHAMALA RAMESH @ SAMALA RAMESH for all purposes.

WANTED
★ఎలాంటి విద్యార్హత లేకున్నా ఫర్వాలేదు. మంచి వాక్చాతుర్యం కలిగినవారు మా సంస్థలో మార్కెటింగ్ చేయుటకు అనుభవం ఉన్నవారికి ఇదే మా ఆహ్వానం. 7981217883.
NT-325336

గమనిక
క్లాసిఫైడ్ ప్రకటనలకు ప్రతిస్పందించే ముందు తగిన రీతిలో క్షుణ్ణంగా వివాదించు కోవలసిందిగా పాఠకులకు సూచించడమైనది. ప్రకటనదారు చెబుతున్న లేదా చేసుకుంటున్న క్లెయిములతో నమస్తే తెలంగాణ పత్రికకు ఏ విధమైన సంబంధం లేదు. బ్యాంక్ అకౌంట్ల ద్వారా డబ్బులు ట్రాన్స్‌ఫర్ / డిపాజిట్ చేయవద్దు. పాఠకులు ఈ విషయాన్ని గమనించగలరు.

For Classified Ads
Please Contact...
9182777552 HANAMKONDA
9182777563 WARANAGAL
9182777556 JAYASHANKAR BHUPALPALLY
9182777135 MULUGU
9182777135 MAHABUBABAD
9182777557 JANGAON
9182777565

ట్రాన్స్‌ఫార్మర్ గద్దె కూల్చిన వ్యక్తిపై చర్య తీసుకోవాలి

చిల్పూరు, జూన్ 15 : మండలంలోని మల్కాపూర్‌లో విద్యుత్ ట్రాన్స్‌ఫార్మర్ గద్దెను కూల్చిన వ్యక్తిపై చర్యలు తీసుకోవాలని స్థానికులు సంబంధిత అధికారులను కోరారు. ఆదివారం పలువురు విలేకరులతో మాట్లాడారు. శనివారం అర్ధరాత్రి రిటైర్డ్ టీచర్ సాంబారి రాంనారాయణ రోడ్డుపై అనుమతులు లేకుండా జేసీబీతో తవ్వారని ఆరోపించారు. అతడి ఇంటి వెనుక భాగంలో ఉన్న విద్యుత్ స్తంభాన్ని తొలగించడంతోపాటు ట్రాన్స్‌ఫార్మర్ గద్దెను కూల్చాడని వారు తెలిపారు. స్తంభాన్ని ఎందుకు తొలగించావ ని స్థానికులు ప్రశ్నిస్తే అధికారులు నాకు అండగా ఉన్నారని, ఎవరికి చెప్పినా నాకేం భయం లేదని హెచ్చరించారని వివరించారు. దీనిపై విచారణ జరిపి చర్యలు తీసుకోవాలని అధికారులను కోరారు.

గుర్తుతెలియని వ్యక్తి మృతి

చిల్పూరు, జూన్ 15 : మండలంలోని చిన్నపెండ్యాల జాతీయ రహదారిపై గుర్తు తెలియని వాహనం ఢీకొని ఒకరు మృతి చెందినట్లు ఎస్సై నవీన్‌కుమార్ తెలిపారు. ఎస్సై తెలిపిన వివరాల ప్రకారం.. చిన్నపెండ్యాల శివారు వెంకట సాయినాథ్ గ్రానైట్ సమీపంలో ఆదివారం తెల్లవారుజామున గుర్తుతెలియని వ్యక్తిని గుర్తు తెలియని వాహనం ఢీకొందన్నారు. మృతుడి వయస్సు సుమారు 50 ఏళ్లు ఉంటుందని పేర్కొన్నారు. మృతుడి వివరాలు తెలిస్తే 87126 85209, 871268 5038 నంబర్లకు సమాచారం ఇవ్వాలని ఎస్సై కోరారు.

యథేచ్ఛగా చెరువు మట్టి తరలింపు

- అనుమతులు లేకుండా తవ్వుతున్నవైనం
- ఇటుకబట్టీల యజమానుల ఇష్టారాజ్యం
- పట్టించుకోని రెవెన్యూ, ఇరిగేషన్ అధికారులు

బచ్చన్నపేట గుడి చెరువు సమీపంలో డంప్ చేసిన చెరువు మట్టి

బచ్చన్నపేట, జూన్ 15 : సారవంతమైన చెరువు మట్టి ఇటుక బట్టీల పాలవుతున్నది. ప్రభుత్వ అనుమతులు లేకుండానే మట్టి తవ్వకాలు చేస్తున్నారని సర్వత్రా ఆరోపణలొస్తున్నాయి. పొరుగున ఉన్న ఖమ్మం జిల్లాతోపాటు ఆంధ్ర ప్రాంతం నుంచి ఇటుక బట్టీ వ్యాపారులు స్థానికంగా తిష్ట వేశారు. బచ్చన్నపేట, తమ్మడపల్లి, పోచన్నపేట, ఆలింపూర్, కొడవటూరు తదితర గ్రామాల్లో ఊరికి అవతల రైతులకు సంబంధించిన పొలాలు లీజుకు తీసుకుని ఇటుక బట్టి వ్యాపారం చేస్తున్నారు. ఇటుక తయారీకి అవసరమయ్యే మట్టిని ఎలాంటి అనుమతులు లేకుండానే రాత్రికి రాత్రే జేసీబీల ద్వారా చెరువులు, కుంటల నుంచి తవ్వకాలు జరిపి నల్లమట్టిని తరలిస్తున్నారు. రైతులు వ్యవసాయ పంట పొలాల్లో పోసుకునే సారవంతమైన చెరువు మట్టిని ఇటుక వ్యాపారులు ఎంచక్కా తరలిస్తూ దందా కొనసాగిస్తున్నారు. ఈ ప్రాంతం నుంచి వచ్చిన కుటుంబాలు ఇక్కడే స్థిరపడి ఏళ్ల తరబడి ఇదే వ్యాపారం చేస్తున్నాయి. కుటుంబ సభ్యులంతా, పెద్ద, చిన్న పిల్లలు అనే తేడా లేకుండా ఇటుక బట్టీల్లో పనులు చేస్తున్నారు. ముఖ్యంగా గుడి చెరువు సమీపంలోని ఇటుక బట్టీలకు చెరువు మట్టిని రాత్రికి రాత్రి తరలించి డంప్ చేశారు. ఇంత జరుగుతున్నా అధికారులు పట్టించుకోకపోవడంపై అనుమానాలు వ్యక్తమవుతున్నాయి. అటు ఇరిగేషన్, ఇటు రెవెన్యూ అధికారులు తమ కెందుకులే అన్నట్లు వ్యవహరించడంతో ఇటుక బట్టీల వ్యాపారులు ఇష్టా రా జ్యంగా దందా నడిపిస్తున్నారు.

సారవంతమైన మట్టి ఇటులకు..

సారవంతమైన చెరువు మట్టి రైతులు పొలాలకు తరలించాల్సి ఉండగా, కొందరు ఇటుక బట్టీలకు మళ్లిస్తున్నారు. పొలాల్లో వరి సాగుకు ముందు చెరువు మట్టి తరలిస్తే పంటల దిగుబడి పెరుగుతుందని రైతులు చెబుతున్నారు. చెరువులోని సారవంతమైన మట్టి తీయడం వల్ల వర్షాలు పడితే తొందరగాఎండిపోయే ప్రమాదముందని వారు అభిప్రాయపడుతున్నారు.

రెవెన్యూ అధికారులుస్పందించాలి..

-వెంకటేశ్, సీపీఎం మండల కార్యదర్శి

గ్రామాల్లో అనుమతి లేని చెరువు మట్టి తవ్వకాలను ఆపాలి. కొందరు వ్యాపారులు ఇటుక బట్టీలు ఏర్పాటు చేసుకుని చె రువు మట్టిని తరలిస్తున్నారు. కలపను సైతం అక్రమంగా ర వాణ చేసి ఇటుక కాల్చేందుకు వినియోగిస్తున్నారు. ఇంత జరుగుతున్నా మండల అధికారులు పట్టనట్లు వ్యవహరిస్తున్నారు. మండలంలోని పలుచోట్ల పుట్ట గొడుగుల్లా ఇటుక బట్టీలు వెలిశాయి. సంబంధిత అధికారులు స్పందించి చెరువు మట్టిని ఇటుక బట్టీలకు తరలించకుండా చర్యలు తీసుకోవాలి.

17న క్షౌరవృత్తిదారుల సమస్యలపై మహాధర్నా

హైదరాబాద్‌లోని ఇందిరాపార్క్ వద్ద నిరసన

కరపత్రాలను ఆవిష్కరిస్తున్న నాయకులు

జనగామ, జూన్ 15 (నమస్తే తెలంగాణ) : రాష్ట్రంలోని క్షౌరవృత్తిదారుల సమస్యలపై ఈనెల 17న హైదరాబాద్‌లోని ఇందిరాపార్క్ వద్ద మహాధర్నా నిర్వహిస్తున్నట్లు ఆ సంఘం రాష్ట్ర ఉపాధ్యక్షుడు కొత్తపల్లి అభినాష్, కార్యదర్శి చెన్నారపు మల్లేశ్ తెలిపారు. ఆదివారం జనగామలో ఏర్పాటు చేసిన సమావేశంలో సంఘం బాధ్యులు లింగం, రఘుపతి, వెంకటేశ్ లక్ష్మీనారాయణతో కలిసి మహాధర్నా కరపత్రాన్ని ఆవిష్కరించారు. వారు మాట్లాడుతూ అనాదిగా వృత్తినే నమ్ముకుని జీవనం సాగిస్తున్న నాయీబ్రాహ్మణులు అనేక ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని తెలిపారు. ప్రజలకు ఎన్నో సేవలందిస్తున్నా తమ సమస్యలను పాలకులు పట్టించుకోవడం లేదన్నారు. గత ప్రభుత్వం జారీ చేసిన జీవో నంబర్ 2 ప్రకారం 250 యూనిట్ల ఉచిత విద్యుత్‌తో ఉపాధి పొందుతున్న సెలూన్ షాపులకు రాష్ట్ర ప్రభుత్వం ఏడాది నుంచి బిల్లులు చెల్లించడంలేదన్నారు. దీంతో అధికారులు తమపై ఒత్తిడి తెస్తున్నారని ఆందోళన వ్యక్తం చేశారు. కార్పొరేట్ సంస్థలు సెలూన్ షాపులు ఏర్పాటు చేసి నాయీబ్రాహ్మణుల పొట్ట కొడుతున్నాయని తెలిపారు. ప్రభుత్వ లెక్కల ప్రకారం రాష్ట్ర వ్యాప్తంగా 36,526 సెలూన్లలో క్షౌరవృత్తిదారులు పనిచేస్తున్నారని వివరించారు. 250 యూనిట్లలోపు ఉచిత విద్యుత్ పెండింగ్ బిల్లులు ప్రభుత్వం వెంటనే విడుదల చేయాలని డిమాండ్ చేశారు. ఉచిత విద్యుత్ పథకం ఎల్‌టీ-2 కేటగిరీ నుంచి ఎల్‌టీ-4 కేటగిరీగా మార్చాలని, ఆధునిక మో డ్రన్ సెలూన్లను ఏర్పాటు చేసి వృత్తిదారులను ఆదుకోవాలని కోరారు. మహాధర్నాకు క్షౌరవృత్తిదారులు పెద్ద ఎత్తున హాజరుకావాలని వారు పిలుపునిచ్చారు.

గిరిజన పంచాయతీల్లో సమస్యల పరిష్కారానికి చర్యలు : కలెక్టర్

జనగామ, జూన్ 15 (నమస్తే తెలంగాణ) : కేంద్ర గిరిజన సంక్షేమ శాఖ ఆధ్వరయలో పీఎం ధర్తీ అభ జన్ భగీధారి అభయాన్ కార్యక్రమాన్ని జిల్లాలో ఆరు మండలాల పరిధిలో చేపడుతున్నామని జిల్లా కలెక్టర్ షేక్‌రిజ్వాన్‌బాషా తెలిపారు. ఆదివారం ఆయన ఒక ప్రకటన విడుదల చేశారు. తొమ్మిది గిరిజన గ్రామ పంచాయతీల్లో ఈనెల 16 నుంచి గిరిజనుల సమస్యలు పరిష్కారం కోసం చర్యలు తీసుకుంటున్నట్లు వెల్లడించారు. ఆధార్, రేషన్ కార్డు, కులం సర్టిఫికెట్, కిసాన్ క్రెడిట్ కార్డు, ఆయుష్మాన్ భవ, ఇన్సూరెన్స్ కవరేజ్, వృద్ధప్య, వితంతు పెన్షన్ లేని గిరిజనులకు సంబంధితశాఖల అధికారుల సమన్వయంతో సమకూర్చేందుకు వారి నుంచి వినతి పత్రాలను స్వీకరిస్తారని తెలిపారు. ఈ నేపథ్యంలో ఈ నెల 16, 17 తేదీల్లో తరిగొప్పుల మండలం భోజ్యాతండా, 18, 19, 20న నర్మెట మండలం బొమ్మకూరు, మలక్‌పేట, 21, 23న చిల్పూరు మండలం ఫతేపూర్, 24, 25, 26న పాలకుర్తి మండలం కొండాపూర్, మైలారం, 27, 28, 30 తేదీలతోపాటు జూలై1న దేవరుప్పుల మండలం తూర్పు లకావత్ తండా, ధర్మాపురం, 2న కొడకండ్ల మండలం నీలిబండతండాలోఈ కార్యక్రమాన్ని నిర్వహిస్తారని కలెక్టర్ షేక్‌రిజ్వాన్ బాషా పేర్కొన్నారు.

జనగామ చర్చిలో ప్రార్థనలు చేస్తున్న బీఆర్ఎస్ శ్రేణులు

మచ్చుపహాడ్‌లోని దుర్గామాత ఆలయం, బొంతగట్టునాగారంలోని ఆలయాల్లో నాయకుల పూజలు

ఎమ్మెల్యే పల్లా త్వరగా కోలువాలని ఆలయాల్లో పూజలు

జనగామ చర్చిలో ప్రత్యేక ప్రార్థనలు

నాగిరెడ్డిపల్లిలో పూజలు చేస్తున్న నాయకులు

జనగామ,(నమస్తేతెలంగాణ)/నర్మెట/ తరిగొప్పుల/బచ్చన్నపేట, జూన్ 15 : ప్రమాదవశాత్తు గాయపడి సికింద్రాబాద్‌లోని యశోద దవాఖానలో చికిత్స పొందుతున్న జనగామ ఎమ్మెల్యే పల్లా రాజేశ్వర్‌రెడ్డి త్వరగా కోలుకోవాలని కోరుతూ బీఆర్ఎస్ శ్రేణులు నియోజకవర్గంలోని ఆలయాల్లో పూజలు చేశారు. జిల్లా కేంద్రంలోని ఉండ్రుపుర సెంటినరీ బాప్టిస్ట్ చర్చిలో ఆదివారం ప్రత్యేక ప్రార్థనలు నిర్వహించారు. పల్లా త్వరగా కోలుకుని ప్రజాక్షేత్రం లోకి రావాలని వారు ఆకాంక్షించారు. ఈ కార్యక్రమంలో బీఆర్ఎస్ జిల్లా ఎన్నికల అధికార ప్రతినిధి రావెల రవి, సీనియర్ నాయకులు పసుల ఏబేలు, చర్చి పాస్టర్ బాబురావు, సెక్రెటరీ మంగోలి సైలాస్, యూత్ డైరెక్టర్ ప్రవీణ్ పాల్గొన్నారు. నర్మెట మండలంలోని మచ్చుపహాడ్‌లోని దుర్గామాత ఆలయంలో పలువురు పూజలు చేశారు. నవ తెలంగాణ రాష్ట్ర దివ్యాంగుల ఫోరం జిల్లా అధ్యక్షుడు పంతులు ప్రభాకర్‌రావు నేతృత్వంలో పూజలు చేసి ముడుపులు కట్టారు. ఈ కార్యక్రమంలో మండల అధ్యక్షుడు మో డెం రాజు, కాసు కనకయ్య, రాయరపు బాలరా జు, శివరాత్రి రవి, లింగయ్య, సదయ్య, వినోద్, నర్సయ్య పాల్గొన్నారు. మరోవైపు తరిగొప్పుల మం డలం బొం తగట్టు నాగారం, బొత్తలపల్రెలోని ఏడు పోచమ్మల తల్లి, సమ్మక్క, సారలమ్మ అమ్మవార్ల ఆలయంలో బీఆర్ఎస్ నాయకులు 101 కొబ్బరి కాయలు కొట్టి పూజలు చేశారు. ఆలయంలో ముడుపులు కట్టారు. ఈ కార్యక్రమంలో బీఆర్ఎస్ మండల అధ్యక్షుడు పింగిళి జగన్మోహన్‌రెడ్డి, నాయకులు చిలువేరు లిం గం, హరిత సుదర్శన్, పద్మజా వెంకట్‌రెడ్డి, జుంలాల్ నాయక్, బుస యాదయ్య, నేతుల సత్త య్య, అంకం రాజారాం, తాళ్లపెల్లి పోషయ్య, రాజేశ్వర్ గౌడ్, వంగపల్లి రామరాజులు, సుంకరి రాజయ్య, బత్తిని సురేందర్ పాల్గొన్నారు. బచ్చన్నపేట మండలంలోని నాగిరెడ్డిపల్లి హనుమాన్ ఆలయంలో బీఆర్ఎస్ నాయకులు పూజలు చేశారు. రైతుబంధు సమితి జిల్లా మాజీ అధ్యక్షుడు ఇరి రమణారెడ్డి, మాజీ సర్పంచ్ భవాని శశిధర్‌రెడ్డి ఆధ్వర్యంలో హనుమాన్ ఆలయంలో ప్రత్యేక పూజలు చేశారు. ఈ కార్యక్రమంలో నాయకులు గొల్లపల్లి యాదగిరి, కర్రె మహేశ్, ఎల్లారెడ్డి, సయ్యద్, శ్రీనివాస్, గూడెంల శ్రీనివాస్ పాల్గొన్నారు.

ఉపాధ్యాయులకు పదోన్నతులు కల్పించాలి

స్టేషన్ ఘన్‌పూర్, జూన్ 15 : రాష్ట్రంలో ఖాళీగా ఉన్న ఎంఈవో, ఉప విద్యాధికారి, డైట్ , బీఈడీ కళాశాల అధ్యాపకుల పోస్టులను అర్హులైన ఉపాధ్యాయులతో పదోన్నతుల ద్వారా భర్తీ చేయాలని యూటీఎఫ్ జిల్లా ఉపాధ్యక్షుడు మంగు జయప్రకాశ్ ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. ఆదివారం ఆయన విలేకరులతో మాట్లాడారు. రాష్ట్ర వ్యాప్తంగా 700 ప్రధానోపాధ్యాయ పోస్టులు ఖాళీగా ఉన్నాయని, హై స్కూళ్లలో సబ్జెక్ట్ టీచర్ల కొరత ఉందన్నారు. 23 జిల్లాల్లో డీఈవో పోస్టులు, వేలాది ఎంఈవో, వందలాది డి ప్యూటీ ఈవో పోస్టులను ఉపాధ్యాయులకు పదోన్నతులు ఇవ్వడం ద్వారా భర్తీ చేయాలని కోరారు. 2023 జూలై 1 నుంచి అమలు చేయాల్సి పీఆర్సీ నివేదికను వెంటనే అమలు చేయాలన్నారు. మోడల్ స్కూల్ టీచర్లకు 101 హెడ్ కింద వేతనాలివ్వాలని. కోరారు.

'స్థానిక' ఎన్నికల్లో గొల్లకురుమలకు ప్రాధాన్యమివ్వాలి

ఓటర్ జాబితాను చూపుతున్న గొల్లకురుమలు

రఘునాథపల్లి, జూన్ 15: స్థానిక సంస్థల్లో ఎన్నికల్లో గొల్ల కురుమలకు తగిన ప్రాధాన్యమివ్వాలని గొర్రెలు, మేకల పెంపకందార్ల సంఘం మండల అధ్యక్షులు గూడ వెంకటయ్య అన్నారు. ఆదివారం మండలంలోని వెల్దె. అశ్వరా వు పల్లి, జాఫర్‌గూడెం గ్రామాల్లో గొర్రెల మేకల పెంపకందారుల సంఘం ఆధ్వర్యంలో సమావేశాలు నిర్వహించారు. వెం కటయ్య మాట్లాడుతూ మండలంలోని అన్ని గ్రామాల్లో గొల్ల కురుమలు అధిక సంఖ్యలో ఉన్నారని, వీరి జనాభాకు అనుగుణంగా రిజర్వేషన్ కల్పించాలని కోరారు. రాష్ట్ర ప్రభుత్వం ఎన్నికల ముందు గొల్లకురుమలకు ఇచ్చి న హామీలను నెరవేర్చాలని కోరారు. ఈ కార్యక్రమంలో గద్ద రాజు, ద్యావర మ ల్లయ్య. రావుల అశోక్, మరారి జంపన్న, గోదాల కనకయ్య, కావటి మహేందర్, కావటి రాజు, ఎల్లబోయన యాదగిరి, కోడెల శ్రీను, కోడెల రాజు, దంది గ కుమార్, ఉకిలా సంపత్, తోటకూరి రాజు, దందిగ రాములు, గాజుల రాములు, వంగాల కొమురయ్య తదితరులు పాల్గొన్నారు

ఆయిల్‌పామ్‌తో రైతులకు అధిక దిగుబడులు

జిల్లాలో 3,500 ఎకరాల సాగు లక్ష్యం : కలెక్టర్

ఆయిల్‌పామ్ తోటను పరిశీలిస్తున్న కలెక్టర్ షేక్‌రిజ్వాన్ బాషా

జనగామ, జూన్ 15 (నమస్తే తెలంగాణ) : ఆయిల్‌పామ్ సాగు పెంచేలా రాష్ట్ర ప్రభుత్వం రైతులకు ప్రోత్సాహకాలు అందిస్తున్నదని, తద్వారా దేశంలోనే రాష్ట్రంమొదటి స్థానంలో ఉండేలా చర్యలు తీసుకుంటున్నదని జిల్లా కలెక్టర్ షేక్ రిజ్వాన్ బాషా షేక్ తెలిపారు. ఈ మేరకు ఆదివారం ఆయన ఒక ప్రకటన విడుదల చేశారు. దేశానికి సరిపడా పామ్‌ఆయిల్ ఉత్పత్తి చేసే సామర్థ్యం రాష్ట్రంలోని రైతులకు ఉందని గమనించి ఉద్యానశాఖ ద్వారా మొక్కలతోపాటు పంట సాగుకు అవసరమయ్యే డ్రిప్ ఇరిగేషన్ సిస్టంను రాయితీపై అందిస్తుందన్నారు. మార్కెట్‌లో డిమాండ్ ఉన్న పంటల వైపు రైతులను మళ్లించేందుకు ప్రభుత్వం ప్రయత్నం చేస్తూ అవసరమైన పెట్టుబడి సాయాన్ని అందిస్తున్నదన్నారు. మొక్కల అందజేత నుంచి ఎరువులు, డ్రిప్ పరికరాలు, అంతర పంటల సాగుకు ప్రభుత్వం ప్రోత్సాహకాలు ఇస్తోందని, ఎస్సీ, ఎస్టీ రైతులకు వంద శాతం, బీసీ రైతులకు 90 శాతం, ఇతర వర్గాల రైతులకు 80 శాతం చొప్పున రాయితీ సదుపాయాలను ప్రభుత్వం కల్పిస్తోందన్నారు. మొక్కలు నాటిన నాలుగో ఏట నుంచి 30 ఏళ్ల వరకూ రైతులకు ఆయిల్‌పామ్ తోటల ఫలసాయం అందుతుందన్నారు. కేంద్ర, రాష్ట్ర ప్రభు త్వం ప్రవేశ పెట్టిన ఎన్ఎంఈఓ- ఓపీ పథకం కింద జనగామ జిల్లాలో ఇప్పటి వరకు 2073 మంది రైతులు 7,055 ఎకరాల్లో ఆయిల్‌పామ్ సాగు చేపట్టారని కలెక్టర్ తెలిపారు. ఇందులో భాగంగా జనగామ మండలంలో 660.35 ఎకరాలు, నర్మెటలో 338.04, బచ్చన్నపేటలో 885.67, తరిగొప్పులలో 338, దేవరుప్పులలో 621.39, కొడకండ్లలో 329.46, పాలకుర్తిలో 744.56, జఫర్‌గడ్‌లో 488.14, లింగాలఘనపూర్‌లో 727.05, రఘునాథపల్లిలో 929.96,స్టేషన్‌ఘనపూర్‌లో 571.90, చిల్పూరు మండలంలో 338.53 ఎకరాల్లో సాగవుతుందని తెలిపారు. 2025-26సంవత్సరం లో 3,500 ఎకరాలు లక్ష్యం కాగా, ఇందుకు గానూ 663 మంది రైతులతో 3060 ఎకరాల్లో ఆయిల్‌ఫామ్ సాగుకు గుర్తించామని కలెక్టర్ షేక్ రిజ్వాన్‌బాషా తెలిపారు.

ఆత్మీయ సమ్మేళనంలో పూర్వ విద్యార్థులతో ఉపాధ్యాయులు

పూర్వ విద్యార్థుల ఆత్మీయ సమ్మేళనం

నర్మెట, జూన్ 15: మండల కేంద్రంలోని జిల్లా పరిషత్ సెంకడరీ పాఠశాలలో 1997-1998లో పదో తరగతి చదివిన పూర్వ విద్యార్థులు ఆదివారం స్థానిక కేఎస్ఆర్ గార్డెన్‌లో ఆత్మీయ సమ్మేళనం నిర్వహించారు. ఈ సందర్భంగా ఒకరినొకరు యోగక్షేమాలు అడిగి తెలుసుకున్నారు. పాఠశాలలో చదువుకున్న ప్పటి తీపి జ్ఞాపకాలను నెమరువేసుకున్నారు. నాడు పాఠాలు బోధించిన గురువులను శాలువాలు, మెమోంటోలతో సన్మానించారు. కార్యక్రమంలో పూర్వ విద్యార్థులు యాదగిరి, శ్రీను, సంతోష్, మహేందర్, బాలరాజు, రఘు, కాళీ, లల్లూ, విజయ్‌రాజ్, హరిగోపాల్, హరిసింగ్, ప్రకాష్, భాగ్యలక్ష్మి, అనురాధ, మంజుల, శ్రీలత తదితరులు పాల్గొన్నారు.

బచ్చన్నపేటలో..

బచ్చన్నపేట : మండల కేంద్రంలోని ప్రభుత్వ ఉన్నత పాఠశాలలో 1991-92లో పదో తరగతి చదువుకున్న పూర్వ విద్యార్థులు ఆదివారం హైదరాబాద్‌లోని ఓ హోటల్‌లో కలుసుకున్నారు. ఈ సందర్భంగా చిన్ననాటి జ్ఞాపకాలు నెమరు వేసుకున్నారు. నాడు విద్యాబోధన అందించిన ఉపాధ్యాయులు బ్రహ్మచారి, ఆంజనేయులు, సుధీర్‌ను సన్మానించారు. అమరవీరుల స్తూపం నిర్మించిన విద్యార్థులను అభినందించడంతో పాటు ఇందులో క్రియాశీలంగా పనిచేసిన లక్ష్మీనారాయణను ఘనంగా సన్మానించారు. సూత్రం నాగరాజు ఆధ్వర్యంలో ఉచితంగా థైరాయిడ్, హెచ్‌బీ, షుగర్ పరీక్షలు నిర్వహించారు. ఈ కార్యక్రమంలో నాగాధిత్య, జయరాజు, ఉమ, శ్రీనివాస్, భాస్కర్‌రెడ్డి, అనురాధ, వెంకటేశ్వర్లు, భూపాల్‌రెడ్డి, శ్రీనివాస్, వెంకటనారాయణ, ఈశ్వరయ్య, కృష్ణమూర్తి తదితరులు పాల్గొన్నారు.

హైదరాబాద్‌లో కలుసుకున్న బచ్చన్నపేటకు చెందిన పూర్వ విద్యార్థులు

నేడు రైతువేదికల్లో వీసీ యూనిట్ల ప్రారంభం

దేవరుప్పుల, జూన్ 15: రైతునేస్తం కార్యక్రమంలో భాగంగా మండలంలోని కడవెండి, దేవరుప్పుల రైతు వేదికల్లో సోమవారం వీడియా కాన్ఫరెన్